క్లుప్తంగా

పేదలకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నేత కృష్ణంరాజు

పాలకోడేరు: గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని వైఎస్సార్ సీపీ నేత కలిదిండి కృష్ణంరాజు పేర్కొన్నారు. శృంగవృక్షం మురళీకృష్ణం రాజు సేవా సమితి వ్యవస్థాపకుడు కలిదిండి కృష్ణంరాజు బుధవారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి, విందు ఏర్పాటు చేశారు. భవిష్యత్తులో గ్రామానికి మరింత తోడ్పాటు అందిస్తానని కృష్ణంరాజు అన్నారు. కార్యక్రమంలో జంగం సూరిబాబు, వైస్ ఎంపీపీ సోడదాసి నరేష్ ఉపసర్పంచ్ కలిదిండి ఆనందరాజు, ఎంపీటీసీ మల్లుల సూర్యకళ, క్రొవ్విడి దుర్గ, మాజీ సర్పంచ్ బంగా రమణబాబు, గునుపూడి శ్రీనివాస్, పెనుమాల రిచి, సత్యనారాయణ వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు దొంగ సత్యనారాయణ, దిలీప్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ పోటీలకు విష్ణు విద్యార్థులు



మోహన్‌చంద్, శశాంక్

సాక్షి, భీమవరం: సౌత్‌జోన్ బాస్కెట్‌బాల్ పోటీలకు భీమవరం విష్ణు కళాశాల విద్యార్థులు ఏవీఎస్ శశాంక్, ఎన్ మోహన్‌చంద్ ఎంపికయ్యారని ఫిజికల్ డైరెక్టర్ ఎం శ్రీనివాసరావు బుధవారం చెప్పారు. గత నెల 28, 29 తేదీల్లో కృష్ణా జిల్లా మైలవరంలోని లక్కిరెడ్డి బాల్‌రెడ్డి కళాశాలలో నిర్వహించిన జేఎన్‌టీయూకే బాస్కెట్‌బాల్ సెలక్షన్స్‌లో తమ విద్యార్థులు ఎంపికయ్యారని పేర్కొన్నారు. వీరు ఈనెల 13 నుంచి 18 వరకు కేరళలోని యూనివర్శిటీ ఆఫ్ కేరళలో నిర్వహించే సౌత్‌జోన్ పోటీల్లో పాల్గొంటారని శ్రీనివాసరావు వివరించారు.

అర్హులతోనే ఓటరు జాబితా



ఉండిలో మాట్లాడుతున్న డీపీఓ మల్లికార్జునరావు

ఉండి: అర్హులతోనే ఓటరు జాబితా సిద్ధం చేస్తామని జిల్లా పంచాయితీ అధికారి, నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి మల్లికార్జునరావు అన్నారు. బుధవారం మండల రెవెన్యూ కార్యాలయంలో బూత్‌లెవెల్ అధికారు, రెవెన్యూ సిబ్బందితో ముసాయిదా ఓటరు జాబితా సవరణలపై ఆయన సమావేశం నిర్వహించారు. ఇప్పటికే విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితాలో తపొప్పుల సవరణపై మాట్లాడారు. అన్ని రాజకీయ పార్టీల నాయకుల సూచనలు, అభ్యంతరాలు పరిగణలోనికి తీసుకోవాలని అన్నారు. ఈ వ్యవహారమంతా డిసెంబర్ 9లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ ఎస్వీఎస్ నాయుడు అధికారులు పాల్గొన్నారు.

ఆసుపత్రికి వెళ్లి పింఛన్ అందజేత



భీమవరం ఆస్పత్రిలో జిజ్జురి అప్పలనరసమ్మకు పింఛన్ ఇస్తున్న వలంటీర్ గొర్ల దుర్గ భవాని

పాలకోడేరు: క్యాన్సర్‌తో బాధపడుతూ భీమవరం ఆస్పత్రిలో చికిత్స పొందుతోన్న పాలకోడేరు గ్రామానికి చెందిన జుజ్జూరి అప్పలనరసమ్మకు వలంటీర్ గొర్ల దుర్గాభవాని బుధవారం పింఛన్ అందజేశారు. పాలకోడేరు సచివాలయం-2 నుంచి భీమవరం ఆసుపత్రికి దుర్గాభవాని వెళ్లి పింఛన్ అందజేయడంతో అప్పలనరసమ్మ కృతజ్ఞతలు తెలిపింది.

కారు అద్దెకు తీసుకుని ఉడాయించిన వ్యక్తిపై కేసు

నరసాపురం రూరల్: కారు అద్దెకు తీసుకుని కొన్ని రోజులపాటు అద్దె చెల్లించి అనంతరం కారుతో సహా ఉడాయించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు నరసాపురం రూరల్ ఎస్సై గుర్రయ్య తెలిపారు. మండలంలోని చిట్టవరం గ్రామానికి చెందిన కాటూరి శ్యామ్ తనకు చెందిన షిఫ్ట్ కారును అమలాపురానికి చెందిన బీరా కృష్ణంరాజుకు రోజువారీ అద్దె చెల్లించే ప్రాతిపదికన అద్దెకు ఇచ్చాడు. అయితే కొంత కాలంగా అద్దె చెల్లించకపోవడంతోపాటు తన కారును కూడా తిరిగి ఇవ్వడం లేదంటూ శ్యామ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

నరసాపురం: నరసాపురం డివిజన్‌లో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటి సభ్యుడు పొన్నమండ బాలకృష్ణ కోరారు. బుధవారం నరసాపురం ఆర్డీఓ ఎం.అత్యుత్ అంబరీష్‌ను కలసి సమస్యలు వివరించారు.

ముఖ్యమంత్రి జగన్‌కే ప్రజాబలం

డీసీసీబీ ఛైర్మన్ పీవీఎల్

కాళ్ల: రాష్ట్రంలో ప్రజాబలం ఉన్న ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని డీసీసీబీ ఛైర్మన్ పీవీఎల్ నరసింహరాజు అన్నారు. కాళ్ల మండలం జువ్వలపాలెం గ్రామంలో రెండో రోజు బుధవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రుద్రరాజు రామకృష్ణంరాజు, వైఎస్సార్ సీపీ యూత్ అధ్యక్షుడు కటారి లక్ష్మీపతిరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీఎల్ లబ్ధిదారుల వద్దకు వెళ్లి పథకాలు అమలుతీరు, వారెదుర్కొంటోన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ జువ్వలపాలెం గ్రామం వైఎస్సార్ సీపీకే అనుకూలంగా ఉంటుందని చెప్పారు. పథకాలతో సంతృప్తి చెందిన ప్రజలు వైఎస్సార్ సీపీకే పట్టం కడతారని, రానున్న ఎన్నికల్లో జువ్వలపాలెం గ్రామంలో వైఎస్సార్ సీపీ మెజార్టీ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో ఒక్క పేదవాడికి కూడా ఇల్లు లేదా స్థలం ఇచ్చిన దాఖలాలు లేవని గుర్తుచేశారు. 32 లక్షల ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత సీఎం జగన్ ఒక్కరికే చెందుతుందని చెప్పారు. పథకాల అమలుతోపాటు ప్రజారోగ్యానికి ప్రత్యేక స్థానం కల్పించారని వివరించారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలందరికీ ఉచిత వైద్యం అందిస్తున్నారని చెప్పారు. సంక్షేమాన్ని ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు చేస్తోన్న విమర్శలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పీవీఎల్ అన్నారు. తొలుత మహిళలు పీవీఎల్ నరసింహరాజుకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మీసాల రమణ, జెడ్పీటీసీ సభ్యుడు పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, రుద్రరాజు వెంకట రామకృష్ణంరాజు, కటారి లక్ష్మీపతి రాజు, ఎంపీటీసీ మీసాల శ్రీనివాస్, ముదిండి సురేష్ రాజు, మండల కన్వీనర్ గణేశ్న రాంబాబు, మండల కో ఆప్షన్ సభ్యులు గుర్రం బేనహర్, బోధనపు కన్నయ్య, పెన్మెత్స రంగరాజు, ఆకివీడు ఏఎంసీ వైస్ ఛైర్మన్ గంట ఆనందరావు, ఉండి ఏఎంసీ డైరెక్టర్ గుండు నాగేశ్వరరావు, గులిపల్లి అచ్చారావు, వేగేశ్న విజయ రామరాజు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.



జువ్వలపాలెంలో లబ్ధిదారులకు పథకాలను వివరిస్తున్న పీవీఎల్



గొరగనమూడిలో వాటర్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న పీవీఎల్

ఓటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన

పాలకోడేరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లలా ముందుకు దూసుకుపోతోందని డీసీసీబీ ఛైర్మన్ రాజు అన్నారు. బుధవారం గోరగనమూడి గ్రామంలో జల్ జీవన్ మిషన్ నిధులు రూ.20.56 లక్షల వ్యయంతో చేపట్టే ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ ఇప్పటికే గ్రామంలో పైప్‌లైన్ నిర్మాణాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలకు రూ.50 లక్షల మేర ఖర్చు చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు, సర్పంచ్ గొట్టుముక్కల శివరామరాజు, ఉప సర్పంచ్ గూడూరి రామాంజనేయులు, కటిక శ్రీదేవి, విస్సాకోడేరు సర్పంచ్ బొల్లా శ్రీనివాస్, చెల్లబోయిన పాపారావు, పంపన రామకృష్ణ, మల్లుల శ్రీను, గెద్దం జోషి, పొన్నమండ బాలకృష్ణ, దుండి అశోక్ బాబు, కటిక సాయి తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి త్యాగం చిరస్మరణీయం



భీమవరం అర్బన్ : మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంపీపీ విజయ నరసింహరాజు



భీమవరం : పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



ఆకివీడు : నగర పంచాయతీ కార్యాలయం వద్ద శ్రీరాములుకు నివాళులర్పిస్తున్న హైమావతి



పాలకోడేరు : శృంగవృక్షంలో శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్యులు

భీమవరం అర్బన్: అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. భీమవరం మండల పరిషత్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ పేరిచర్ల మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవించిందని గుర్తుచేశారు. మహనీయుల చరిత్రలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అమరజీవి శ్రీరాములు ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.వెంకటలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ త్రినాథ్, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి త్యాగం భావితరాలకు తెలియజేద్దాం

సాక్షి, భీమవరం: ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బుధవారం భీమవరం ఆర్యవైశ్య వర్తక సంఘ భవనం వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ భీమవరం శాఖ అధ్యక్షుడు బుద్ధరాజు వెంకటపతిరాజు మాట్లాడుతూ ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం అమర నిరాహార దీక్ష చేసి అశువులు బాసిన శ్రీరాములు త్యాగనిరతిని తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎప్పటికీ మరువలేరన్నారు. శ్రీరాములు త్యాగనిరతిని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని చెప్పారు. కార్యక్రమంలో విజ్ఞాన వేదిక అధ్యక్షుడు అల్లు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఇందుకూరి శివాజీ వర్మ, మానవత కార్యదర్శి కారుమూరి నర్సింహమూర్తి (బాబు), అరసవల్లి మణికంఠ వెంకటేష్, మలిశెట్టి సాయిబాబా, ములపర్తి స్వామి, పెచ్చెట్టి ప్రసాద్, బాషా తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు పొట్టి శ్రీరాములు

ఆకివీడు: తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడుగా అమరజీవి పొట్టి శ్రీరాములు ఉన్నారని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి చెప్పారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంకిత భావం, చిత్తశుద్ధి, అకుంఠిత దీక్ష, పట్టుదల వంటివి వాటికి ప్రతీక పొట్టి శ్రీరాములు అని హైమావతి పేర్కొన్నారు. వైస్‌చైర్మన్ పుప్పాల పండు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆశయాలను యువత పుణికి పుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో సీఎం జగన్‌మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని, ఎన్ని అడ్డంకులొచ్చినా సంక్షేమ పథకాల్ని అంకిత భావంతో అమలు చేస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గేదల అప్పారావు, కోఆప్షన్ సభ్యుడు ఎండీ. జిక్కి, కమిషనర్ జి.కృష్ణమోహన్, మేనేజర్ వెంకటేశ్వర రావు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

శృంగవృక్షంలో..

పాలకోడేరు: మండలంలోని శృంగవృక్షం బస్ స్టాండ్ సెంటర్, కల్యాణ మందిరంలో అమరజీవి పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహాలకు శృంగవృక్షం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అత్యం సూర్య ప్రకాశరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు త్యాగన్ని గుర్తుచేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కటకంశెట్టి ఏడుకొండలు, సోము రామకృష్ణ, యానాది శెట్టి, ఎస్ఆర్ఐ కూర్మాల వెంకటేష్, కాశీ, బ్రహ్మాజీ, రామారావు పూర్ణారావు, చంద్ర గుప్త, మాణిక్యాలరావు, మధు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపు



ఆకివీడు గాంధీనగర్‌లో అమ్మవారి ఊరేగింపు

ఆకివీడు: సన్మార్గానికి ఆధ్యాత్మికతే మూలమని, దైవానుగ్రహంతో ఏదైనా సాధించవచ్చని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎంపీటీసీ అంబటి రమేష్ అన్నారు. స్థానిక మాదివాడలోని శ్రీ కృష్ణ దేవరాయ యూత్ ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా బుధవారం అమ్మవారి ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గుర్రాల రథంలో అమ్మవారిని పట్టణంలో ఊరేగించారు. ఊరేగింపులో ఎనిమిది రకాల నృత్య బృందాలు ఆకట్టుకున్నాయి. ఊరేగింపును ప్రారంభించిన రమేష్ మాట్లాడుతూ యువత చెడువ్యసనాలకు బానిస కాకుండా దైవ కార్యక్రమాలు, క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గత 15 రోజులుగా అమ్మవారి ఉత్సవాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో భక్తి భావం పెరగడంతోపాటు పలువురు కళాకారులకు భుక్తి లభించిందని అన్నారు. కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ యూత్ ప్రతినిధులు మోటుపల్లి రామాంజనేయులు, కోడేటి శ్రీనివాస్, అడ్డాల శ్రీనివాసరావు, రామారావు, సత్తినీడి మణికంఠ, మొగిలి కిరణ్, వానపల్లి తేజ, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

జగనన్న లే అవుట్‌కు ఉచిత వాహన సౌకర్యం



జగనన్న లేఅవుట్ వద్ద ఏర్పాటుచేసిన వాహనాన్ని చూపుతున్న ఏసుబాబు, తారకరామనంద

సాక్షి, భీమవరం: విస్సాకోడేరు జగనన్న లే అవుట్‌లో ఇళ్ల నిర్మాణాలను సందర్శించేందుకు లబ్ధిదారుల సౌకర్యార్థం పట్టణం నుంచి లే అవుట్‌కు ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటుచేసినట్టు తారకరామ కన్‌స్ట్రక్షన్ చైర్మన్ పళ్ల ఏసుబాబు తెలిపారు. బుధవారం ఇళ్ల నిర్మాణం వద్ద ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాలనీలో ఇళ్ల నిర్మాణం తీరు, నాణ్యతా ప్రమాణాలు పరిశీలించుకొనేందుకు రూ.15 లక్షల వ్యయంతో ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేశామని, ప్రతిరోజూ పట్టణంలోని లబ్ధిదారులను ఉచితంగా లేఅవుట్‌కు తీసుకొచ్చి, తిరిగి వారి ప్రాంతాలకు తరలిస్తామని చెప్పారు. ఈ వాహనాన్ని ఈనెల 6న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించనున్నారని వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయం కోసం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఒకేచోట దాదాపు నాలుగు వేల గృహాలు నిర్మిస్తున్నారని చెప్పారు. తారకరామ కన్‌స్ట్రక్షన్ వైస్ చైర్మన్ పళ్ల తారకరామనంద పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ వెంకటస్వామి



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న పార్టీ పట్టణాధ్యక్షుడు భోగయ్య

భీమవరం (ప్రకాశంచౌక్): ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని డీసీఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి అన్నారు. స్థానిక 1, 4 వార్డుల్లో బుధవారం ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సమాజంలో ప్రతిఒక్కరు ఆరోగ్యంగా ఉండేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని, ఉచితంగా రక్త, ఈసీజీ, ఇతర పరీక్షలు ఉచితంగా చేసి, మందులు అందజేస్తున్నారని తెలిపారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య మాట్లాడుతూ అవసరమైన వారికి కార్పొరేట్ ఆసుపత్రిలో వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం చేయిస్తున్నట్టు చెప్పారు. అవసరమైన వారికి కంటి పరీక్షలు చేసి కళ్లజోళ్లు, ఉచితంగా శస్త్రచికిత్సలు చేస్తున్నారని తెలిపారు. ప్రజారోగ్యం కోసం సీఎం జగన్ వేల కోట్ల నిధులను ఖర్చు చేస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, గూడూరి ఉమాబాల, కోడె యుగంధర్, నల్లం రాంబాబు, పేరిచెర్ల సత్యనారాయణరాజు, చెల్లబోయిన సూర్యప్రకాష్, ముత్యాల రామారావు, అల్లూరి రాజేష్ రాజు కందికట్ల ఎడ్వర్డ్, నందమూరి ఆంజనేయులు, బలే యేసుబాబు, కోయ మణి తదితరులు పాల్గొన్నారు.

అజ్జమూరు చానల్‌లో గుర్రపుడెక్క తొలగింపు



అజ్జమూరు చానల్‌లో గుర్రపుడెక్క తొలగిస్తున్న దృశ్యం

ఆకివీడు: అజ్జమూరు చానల్‌లో గుర్రపుడెక్క తొలగింపు పనులు బుధవారం చేపట్టారు. ఆకివీడులోని వెంకయ్య వయ్యేరు పంట కాలువ నుంచి అజ్జమూరు, కుప్పనపూడి, కోనలపల్లి, దొడ్డనపూడి గ్రామ ఆయకట్టుకు నీరందించే అజ్జమూరు చానల్‌లో గుర్రపుడెక్క, తూడు పేరుకుపోయాయని రైతులు ఆర్బీకే సమావేశాల దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో వచ్చే రబీ సీజన్‌కు నీటి ఎద్దడి తలెత్తకుండా ఆయా గ్రామాల్లోని పంట కాలువలకు సాగునీరందించే అజ్జమూరు చానల్‌లో నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా తూడు తొలగింపునకు శ్రీకారం చుట్టామని అజ్జమూరు, కుప్పనపూడి ఆర్బీకే చైర్మన్‌లు నంద్యాల చల్లారావు, కృష్ణమాచార్యులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు లావణ్య, లస్కర్ వీరభద్రం పాల్గొన్నారు.

వీరమ్మ పార్క్ వద్ద మెప్మా అర్బన్ మార్కెట్



వీరమ్మ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన మెప్మా అర్బన్ మార్కెట్

భీమవరం(ప్రకాశం చౌక్): మెప్మా పరిధిలో ఉన్న స్వయం సహాయక సభ్యులు తయారు చేసే వస్తువులు ప్రదర్శన, అమ్మకానికి మూడో విడత అర్బన్ మార్కెట్ వీరమ్మ పార్క్ వద్ద ఏర్పాటు చేశారు. అర్బన్ మార్కెట్ మొదట జులై నెలలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. ఇప్పటి వరకు మూడు విడతలుగా పట్టణంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు సీహెచ్ కృపామణి, సెక్రెటరీ అనంత లక్ష్మి, మెప్మా సిటీ మిషన్ మేనేజరు సీహెచ్ నానిబాబు, సీఓలు సంతోషమ్మ, జయకృష్ణ, పెద్దింట్లమ్మ, సమాఖ్య ఆర్పీలు, ఓబీలు, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

వంతెనపై ఇరుక్కున్న కార్ల కంటైనర్



గరగపర్రు వంతెనపై ఇరుక్కున్న కంటైనర్

పాలకోడేరు: భీమవరం – తాడేపల్లిగూడెం మార్గంలో గరగపర్రు వంతెన టర్నింగ్‌లో కార్ల కంటైనర్ బుధవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో ఇరుక్కుపోయింది. దీంతో సుమారు ఆరు గంటల పాటు వాహనచోదకులు ఇబ్బందులు పడ్డారు. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. తాడేపల్లిగూడెం హైవే నుంచి గరగపర్రు మీదుగా భీమవరంలోని ఓ కార్ల కంపెనీకి వెళ్లాల్సిన కంటైనర్ వంతెన వద్ద ఇరుక్కుపోయినా కార్ల కంపెనీ యాజమాన్యం స్పందించకపోవడంతో స్థానికులు, వాహనచోదకుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీంతో సాయంత్రం యంత్రాల సాయంతో కంటైనర్‌ను వంతెన మలుపు ప్రాంతం తప్పించి ముందుకు తీసుకెళ్లారు. ఆ సమయంలో వంతెన రెయిలింగ్ కొంతవరకు దెబ్బతింది. గతంలో కూడా ఇలాగే ఈ కార్ల కంటైనర్ ఇరుక్కోవడంతో ఈ మార్గంలో వీటిని తీసుకురావద్దంటూ స్థానికులు, అధికారులు హెచ్చరించినా ఫలితంలేదని పలువురు ఆరోపిస్తున్నారు.

నేడు జువ్వలపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం

కాళ్ల: మండలంలోని జువ్వలపాలెం గ్రామంలో రెండోరోజు గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్టు డీసీసీబీ ఛైర్మన్ పీవీఎల్ నరసింహరాజు తెలిపారు. గ్రామ శ్రేణులంతా హాజరుకావాలని కోరారు.

నేడు కోళ్లపర్రులో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

ఆకివీడు: మండలంలోని కోళ్లపర్రు గ్రామంలో బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని గురువారం శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు, ఎమ్మెల్యే మంతెన రామరాజు ఆవిష్కరించనున్నట్టు గ్రామ జై భీమ్ యువజన సంఘం పేర్కొంది. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలంతా హాజరవుతారని తెలిపింది.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమవరం అర్బన్: మండలంలోని పెదగరువు విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో గురువారం 11 కేవీ విద్యుత్ హైటెన్షన్ వైర్లపై చెట్ల కొమ్మలు, వార్షిక మరమ్మతుల నిమిత్తం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పీర్ అహ్మద్ ఖాన్ తెలిపారు. చినగరువు, దిరుసుమర్రు గ్రామాలకు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.30 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సాక్షి, భీమవరం: జీబీఎస్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో 11 కేవీ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపునకు శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి ఒంటి గంట వరకు శ్రీనివాస సెంటర్, బంద్రోతుల వారి వీధి, ఫైర్ స్టేషన్, అయ్యంగార్ వీధి, బీఎస్ఎన్ఎల్ ఆఫీస్ రోడ్డు, కళాభవన్ స్ట్రీట్, బుధవారం మార్కెట్ ఏరియా, బస్టాండ్ ఏరియా, అన్నపూర్ణ థియేటర్ ఏరియా, మెంటేవారితోట ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఈఈ) పీర్ అహ్మద్ ఖాన్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎంపీడీఓకు పదోన్నతి

ఉండి: స్థానిక ఎంపీడీఓ ఏవీ అప్పారావు పదోన్నతిపై బుధవారం బదిలీ అయ్యారు. ఆయనకు భీమవరం డివిజన్ అభివృద్ధి అధికారి (డీఎల్‌డీఓ)గా పదోన్నతి లభించింది. ఆయన స్థానంలో మరొకరిని నియమించాల్సి ఉంది.

ఘర్షణ కేసులో ఇద్దరి అరెస్టు

ఆకివీడు : స్థానిక జాతీయ రహదారిపై కైకలూరు బస్‌స్టాప్ వద్ద ముఠా కార్మికులపై దాడి చేసిన ఘటనలో నక్కా మహేష్, హంసపరుగుల నానిలను బుధవారం అరెస్టు చేసినట్టు ఎస్సై నాగబాబు తెలిపారు. మద్యం మత్తులో ముఠా కార్మికులపై దాడి చేసిన ఘటనలో ఇద్దరిని అరెస్టు చేయగా, గాయాలతో ఉన్న మరో వ్యక్తి రాజమండ్రి ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నారని పేర్కొన్నారు.

జూదరుల అరెస్టు

ఉండి: మండలంలోని పాములపర్రు శివారు మొండిగూడెంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, రూ.1800 నగదు, మూడు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు ఏఎస్సై సూర్యనారాయణ తెలిపారు.

ప్రజావ్యతిరేక విధానాలతో పేదలకు ఇబ్బందులు



భీమవరంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బలరామ్

సాక్షి, భీమవరం: ప్రభుత్వాలు అనుసరిస్తోన్న ప్రజావ్యతిరేకవిధానాలతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరామ్ ఆరోపించారు. బుధవారం భీమవరంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. అసమానతలు లేని అభివృద్ధి కోసం ప్రజారక్షణ భేరీ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ మేరకు ప్రచారజాతా ఈనెల 7న చించినాడ మీదుగా జిల్లాలోనికి ప్రవేశిస్తుందని, అదే రోజు నరసాపురంలో బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ప్రచార జాతా 8న పాలకొల్లు, మార్టేరు, తణుకు, తాడేపల్లిగూడెం, భీమవరం చేరుకుంటుందని, 9న ఉండి, ఆకివీడు మీదుగా కలిదిండిలో ప్రవేశిస్తుందని వివరించారు. 15న విజయవాడలో నిర్వహించే బహిరంగ సభను ప్రజలంతా విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ నాయకులు జేఎన్వీ గోపాలన్, వాసుదేవరావు పాల్గొన్నారు.